తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు  నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి  కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

సోమవారం
19 జనవరి 2026

పేజీలు : 08

## మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో
# సాంస్కృతిక కార్యక్రమాలు




### ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఉన్నతాధికారులు

**ములుగు బ్యూరో, జనవరి18(జనం సాక్షి):** మేడారం సమ్మక్కసారలమ్మ సన్నిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు క్యాబినెట్ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు,ఎంపీలు,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొనడం జరిగింది.మొదట సీఎం సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ను పరిశీలించారు.జంపన్న వాగును సందర్శించి పరిసరాలను పరిశీలించారు.అనంతరం క్యాబినెట్ మంత్రులతో క్యాబినెట్ సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం సాంస్కృతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు.ఇందులో అటవీశాఖ,దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ 800ల ఏళ్ల చరిత్రలో మేడారం జాతర ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో మంత్రి సీతక్క చొరవ తీసుకొని శ్రీ సమ్మక్క సారక్కలమ్మ జాతరను అభివృద్ధి కార్యక్రమంతో పునర్నిర్మాణం చేసుకోవడం జరిగింది. జాతర మరల వందేళ్లు చెప్పుకునే విధంగా అభివృద్ధి పనులు జరిగాయి.దీనికి సహకరించిన మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధిలో నిర్వహించిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ 'సమ్మక్క సారలమ్మ చరిత్రను మరో వేయిళ్లు ఉండేలా తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి కి,తమ వంతు సహకారం అందజేసిన మంత్రివర్గ సాచారులు అందరికీ ఒక ఆదివాసి బిడ్డగా పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నాను. 100 కిలోమీటర్ల మీరా గోదావరి నది మా ములుగు నియోజకవర్గంలో పారుతున్న మాకు ఇప్పటివరకు చుక్క నీరు కూడా రాలేదు.అయితే మాకు ఆదివారం రోజున జరిగిన క్యాబినెట్లో ములుగు కు గోదావరి నీళ్ళు తరలించేందుకు 143 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును మంజూరు చేశారు.దీనికి గాను క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.నా జీవితంలో రెండే రెండు కలలుండేవి.ఒకటి మేడారం ఆలయ అభివృద్ధి,రెండు ములుగు నియోజకవర్గానికి గోదావరి నీళ్ల ను తీసుకురావడం,గతంలో గోదావరి జలాల కోసం ఎన్నో పాదయాత్రలు జరిగాయి. కానీ నేడు ఎలాంటి యాత్రలు చేపట్టకుండానే మా యాత్రను అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి మా నియోజకవర్గానికి 143 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సేవలను యావత్ ఆదివాసి సమాజం ములుగు నియోజకవర్గం గుర్తుంచుకుంటుంది. రేవంత్ రెడ్డి కి సమ్మక్క సారలమ్మతో కుల బంధం,కుటుంబ బంధం లేకుండా సమ్మక్క సారలమ్మ మహాజాతర అభివృద్ధి పనులు 100 ఏండ్లు గుర్తుండేలా చేస్తున్నారు. సకల జనులకు ఆరోగ్య దైవమైన సమ్మక్క సారాలమ్మలపై ముఖ్యమంత్రి కి భక్తి బాధ్యత ఉంది.సమ్మక్క సారలమ్మ గుడి తో ముఖ్యమంత్రి కి భావోద్వేగ బంధం ఉంది. అందుకే కేవలం మూడు నెలల స్వల్ప వ్యవధిలో గుడి నిర్మాణాన్ని పూర్తి చేశాడు. ఆదివాసి ల గుండెల్లో ఎప్పుడు రేవంత్ రెడ్డి నిలిచిపోతారు.రాష్ట్రం వెలుపల మేడారం అడవిలో,ఆదివాసి ప్రాంతంలో ఆదివారం క్యాబినెట్ నిర్వహించుకోవడం ఒక చరిత్ర ఈ క్యాబినెట్ సమావేశానికి వచ్చి ములుగు అభివృద్ధి కోసం మంచి నిర్ణయాలు తీసుకున్న కేబినెట్ సహచారులకు, ఉన్నతాధికారులందరికీ ధన్యవాదాలు మిగతా 5లో..



## మేడారం సమ్మక్క సారలమ్మ జాతర
# భద్రతా ఏర్పాట్లపై డీజీపీ సమీక్ష

- జాతర బందోబస్తు ఏర్పాట్లపై డిజిపికి వివరించిన ములుగు ఎస్పి కేకాన్ సుధీర్ రామనాథ్...



**ములుగు బ్యూరో,జనవరి18(జనం సాక్షి):** మేడారం సమ్మక్కసారలమ్మ మహాజాతర సందర్భంగా చేపట్టిన భద్రతా (బందోబస్తు) ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి మేడారంలోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు సంబంధించిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ,భక్తుల రద్దీ నియంత్రణ, సమ్మక్క సారలమ్మ ఊరేగింపు మార్గాలు తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన రియల్ టైమ్ మ్యాప్స్,సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా అధునాతన డ్రోన్ టెక్నాలజీ ద్వారా పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సమీక్ష సమావేశంలో ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ జాతర సందర్భంగా అమలు చేస్తున్న భద్రతా ప్రణాళికలు, పోలీసు బలగాల మోహరింపు, ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్,అత్యవసర పరిస్థితుల నిర్వహణపై డీజీపీకి వివరించారు. డీజీపీ జాతరకు వచ్చే భక్తులకు సురక్షితమైన,సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఐజీ మల్టీ జోన్–-1 చంద్రశేఖర్ రెడ్డి,అంబర్‌కిషోర్ ఝా,వరంగల్ సీపీ సన్‌ప్రీత్ సింగ్,కరీంనగర్ సీపీ గౌస్ ఆలమ్,మహబూబాబాద్ ఎస్పీ శబరిష్, భూపాలపల్లి ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్,డీసీపీ అంకిత్,శివం ఉపాధ్యాయ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రూ.350 కోట్లతో అభివృద్ధి
# పనులు చేస్తున్నాం

- మున్సిపాలిటీ అభివృద్ధికి ఇంకా నిధులు తీసుకువస్తాం
- అభివృద్ధి కోసం ధృడ సంకల్పంతో రెండేళ్లలో ముందుకెళ్తున్నా
- మరో రూ.150 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకొచ్చాను
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 350 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని, అంచెలంచెలుగా ఇంకా నిధులు మంజూరు చేయించి, సంపూర్ణ అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఆదివారం భూపాలపల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, మరికొంత మంది ముఖ్య నేతలు, మాజీ కౌన్సిలర్లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

వార్త మెయిన్ 7లో

# సర్పంచ్‌తో సహా పలు వార్డు సభ్యులు కాంగ్రెస్‌లో చేరిక

**కండువాలు కప్పి ఆహ్వానించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**చెన్నారావుపేట, జనవరి 18 (జనంసాక్షి):** మండలంలోని సూర్యపేట తండా గ్రామ సర్పంచ్ ధారావత్ ఈరమ్మతో సహా పలు వార్డు సభ్యులు కాంగ్రెస్ లో చేరారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించారు.కాంగ్రెస్ లో చేరిన వారిలో వార్డు సభ్యులు రమేష్, మానస, బుజ్జి, కవిత, ఉప సర్పంచ్ లక్ష్మణ్, వెంకటేష్, చందు, శ్రీను, శివ, సుధాకర్, దేవ్ సింగ్, సుధాకర్, బాలాజీలు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిద్దన రమేష్, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, అమీనాబాద్ సర్పంచ్ ధార రంజిత్, మాజీ సర్పంచ్ దారావత్ కిషన్ నాయక్, ఉప సర్పంచ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఎల్లమ్మ తల్లి బోనాలు



**పాలకుర్తి, జనవరి 18 (జనంసాక్షి):** జనగామ జిల్లా, పాలకుర్తి మండలం లోని బొమ్మెర గ్రామ శివారులో స్వయంభు వెలిసిన శ్రీ ఆలేటి ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృ తిక శాఖ వారి సౌజన్యంతో, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జనగామ జిల్లా వారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు, ఇందులో భాగంగా రవీంద్ర భారతి సంచాల కులు ఏనుగు నరసింహారెడ్డి సహకారంతో ఒగ్గు డోళ్లు కళాకారుల బృందం బోనాలు, కోలాటాలతో నృత్యాలు చేసుకుంటూ పోతురాజులతో శ్రీ ఆలేటి ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి, జాతరలో పాల్గొన్న భక్తుల మన్ననలు పొందారు, ఇంతటి అవకాశం కల్పించిన రవీంద్రభారతి డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డికి తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు ఊర సంపత్ అభినందనలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసర్ల రమేష్, కానుకుంట్ల అనిత, పాలకుర్తి మండల నాయకులు సోమసత్యం, కొడకండ్ల మండల నాయకులు ఊరమచ్చగిరి, ఊర కొమరమ్మ, ఊర అంజయ్య ఊర మల్లేష్. ఊర శివ. గణేష్ తుర్పాటి సాయి. పస్తం నాగేష్. ఊర శివ. ఊర దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ నందమూరి తారక రామారావు వర్ధంతి



**నర్సంపేట జనవరి 18 (జనంసాక్షి):** విశ్వవిఖ్యాత నట సార్వభౌమ పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గా ల ఆశాజ్యోతి స్వర్గీయ నందమూరి తారక రామా రావు. 30వ వర్ధంతి వేడుకలు నర్సంపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు తదనం తరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా టిడిపి నర్సంపేట ఇంచార్జ్ అడప నర్సింగరావు మాట్లాడుతూ వారికి రాజకీయాల్లో ఎస్సీ ఎస్టి బీసీ మైనార్టీలకు అలాగే వెనుకబడిన వర్గాల వారికి రాజకీయంగా అవ కాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీ రామారావు రెండు రూపాయలకు కిలో బియ్యం ఆడపిల్లలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిం చారు తెలంగాణలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు అలాగే 29- 3- 1982 హైదరాబాదు నగరంలో న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అభిమానుల మధ్య తెలుగుదేశం పార్టీ నామకరణం చేసినాడు ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం మీరు వేసిన బాటనే రేపటి చరిత్రకు దారి వేసినారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొక్కు జంపయ్య అల్లాడి వెంకట్ నారాయణ పంచమర్తి రామారావు తోట వెంకన్న చందు కొంగర నాగేశ్వరరావు కుర్ర రాజు సెంచరావు హాజరయ్యారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమ్మవారిపేట జాతర విజయవంతం చేయాలి

- ఉత్సవ కమిటీ చైర్మన్ కోడూరి బిక్షపతి
- ఉరుసులో విలేకరుల సమావేశం



**వరంగల్ ఈస్ట్, జనవరి 18 (జనంసాక్షి):** వరంగల్ నగర సమీపంలోని అమ్మవారిపేట సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయాలని జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ కోడూరి బిక్షపతి కోరారు. ఈ మేరకు ఆయన ఉరుసు లోని తన నివాసంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 48 సంవత్సరాలుగా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదిమందితో ప్రారంభమైన జాతర ప్రస్తుతం లక్షలాదిమంది భక్తులు సమ్మక్క సారలమ్మలను దర్శించుకునీ మొక్కులు అప్పజెప్తున్నట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి తో పాటు సంబంధిత అధికారులు జాతరకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జాతర స్థల దాతకు కూడా డబ్బులు ఇస్తున్నట్లు వివరించారు. విలేకరుల సమావేశానికి హాజరైన మాజీ ఈవో కమల మాట్లాడుతూ గత జాతరలో 6 లక్షల 31వేయి 229 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఇందులో 77 వేల 23 రూపాయలు ఎండోమెంట్ కాంట్రిబ్యూషన్ ఫోను మిగతావన్నీ జాతర నిర్వహణ కోసం ఖర్చు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం బ్యాంకులో 3269 రూపాయలు బ్యాలెన్స్ ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జాతర ధర్మకర్తలు దాసి రాందేవ్ బైరి నాగరాజు, ఆవునూరి రామ్మూర్తి, బైరి హరినాథ్, ఆవునూరి సంతోష్, చింతా ప్రకాష్, కాయిత రాజు, దాదారపు స్వామి, రాజకుమార్, ఈవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అమీనాబాద్ మాజీ ఎంపీటీసీకి పరామర్శ

**నివాళులర్పించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది**



**చెన్నారావుపేట, జనవరి 18 (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శించారు. మండలంలోని అమీనాబాద్ గ్రామ మాజీ ఎంపీటీసీ, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అమ్మ సుమలత రాజేష్ తండ్రి మరాఠీ కొమరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సాదిరెడ్డి పల్లెలో మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నే వెంకన్న, మాజీ జడ్పిటిసి బానోతు పత్తి నాయక్, మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్, అమీనాబాద్ సొసైటీ మాజీ చైర్మన్ మురహరి రవి, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు కొండవీటి ప్రదీప్ కుమార్, అనుముల కుమారస్వామి, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు కుండె మల్లయ్య, అమీనాబాద్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు నార్లపురం ఐలయ్య, కడారి సాయిలు, పల్లకొండ తిరుపతి, మల్లాడి వీరారెడ్డి, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీటీ రోడ్డును మంజూరు చేయండి

**ఎమ్మెల్యే పల్లాను కోరిన సర్పంచులు**

**బచ్చన్నపేట జనవరి 18 (జనంసాక్షి):** జనగామ ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డిని బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామ సర్పంచ్ మద్దికుంట రాధాకృష్ణారెడ్డి. కొత్త జాల సర్పంచ్ లావణ్య ధర్మేంద్ర సింగ్ ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం లింగంపల్లి గ్రామం నుండి కొత్త జాల వరకు బీటీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి ఉప సర్పంచ్ మేడబోయిన నవీన్, కొత్తజాల వార్డ్ మెంబర్ మొగిలి చంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎండి జలీల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చెప్పాల మహిపాల్ ఉన్నారు.



# అరవిందు మృతి విద్యార్థి ఉద్యమానికి తీరనిలోటు

**ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**



**బచ్చన్నపేట జనవరి 18 (జనంసాక్షి):** ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు అరవిందు మరణం విద్యార్థి ఉద్యమానికి తీరని లోటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొదల లవ కుమార్. దాసగాని సుమ అన్నారు. మండల కమిటీ ఆధ్వర్యంలో అరవిందు పార్థివదేహానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలాగే సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి అరవింద్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి సంతాపం ప్రకటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎద్దు అరవింద్ బచ్చన్నపేట మండలంలో విద్యార్థులు ఎదుర్కొన్నటువంటి సమస్యలపై అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్మించారని విద్యార్థుల సమస్యలపై పెండింగ్ స్కాలర్షిప్లపై హాస్టల్లో వసతులపై పాఠ్యపుస్తకాల పంపిణీకై జూనియర్ కాలేజీ ఏర్పాటు కొరకై ఉద్యమాలు నిర్మించారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుపోతామణి అదే విధంగా విద్యార్థి ఉద్యమాలలో విద్యార్థులు యువకులు ముందుండాలని అన్నారు. వారి కుటుంబానికి జూవీ మండల కమిటీ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ మండల కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాత్విరెడ్డి. నస్రీన్. మండల కార్యదర్శి దండుగుల మురళి కృష్ణ. నాయకులు సాగర్. ప్రదీప్. సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**నివాళులర్పించిన కమ్మ సంఘం సభ్యులు..**



**చెన్నారావుపేట, జనవరి 17 (జనంసాక్షి):** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహి ంచారు. మండలంలోని తిమ్మరాయిన్ పహాడ్ గ్రామంలో కన్యధార బాలరా జీవ్ చౌదరి సొంతంగా ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ జడ్పిటిసి ఏటుకూరి బాల జోజి, గ్రామ కమ్మ సంఘ సభ్యులు పూదోట విజయ్, పుట్టి సుందర్ రాజ్, బత్తుల వీరయ్య చౌదరి, నాగోతు చిన్న గోవ య్య, అల్లాడి నారాయణ, అనిల్ చౌదరి, సునీల్, నవీన్, రాజు, జయరాజు, ప్రకాష్, తోమాస్ లు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలను కొనియాడారు. తదనం తరం 200 మందికి పాయసాన్ని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో జయ రాజు, క్రిస్టఫర్, దేవదానయ్య, శౌరి రాజు, సతీష్, సుశీలమ్మ, మౌనిక, ఫాదర్ తుమ్మ యాగారెడ్డి, ఫాదర్ నవీన్, ఫాదర్ జోసెఫ్ పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య



**మరిపెడ జనవరి 18 (జనంసాక్షి)** : గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రచార వ్యతిరేక విధానాల మూలంగా ప్రజల హక్కులు కాలరాయపడుతున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి అలవాల వీరయ్య అన్నారు. సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో లేబర్ కోడ్స్, విబి రాంజీ చట్టం, జాతీయ విత్తన, నూతన విద్యుత్తు బిల్లు సవరణ రద్దుకై జిల్లా జీబు జాత మరిపెడ మండలంలోని గుండెపూడి , మరిపెడ(బంగ్లా), అబ్బాయి పాలెం గ్రామాలలో పర్యటించింది,ఈ సందర్భంగా జరిగిన సభలో వీరయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఒక వైపు ప్రజా సంక్షేమం వల్లిస్తూనే 11 సంవత్సరాల పాలనలో బడా కార్పొరేట్ సంస్థలకు రూ: 16 లక్షల కోట్ల రూపాయలు రాయితీ ఇచ్చిందని చివరికి ప్రభుత్వ రంగ సంస్థలను కూడా ఆదాని అంబానీ వంటి బడా పెట్టుబడిదారులకు కట్టబెట్టడం సిగ్గుచేటు అన్నారు. అత్యంత ప్రమాదకరమైన 4 లేబర్ కోడ్ లను అమలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేగాక విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు, వి బి జి రాంజీ చట్టం నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. గత 40 సంవత్సరాలుగా పోరాడు సాధించుకున్న చట్టాలను, మూడు గంటల్లోనే కేంద్ర ప్రభుత్వం తునాతునకలు చేసి విజయం సాధించినట్టు గొప్పలు చెప్పుకోవటం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. భారత ప్రజాస్వామ్యానికే మచ్చ తెచ్చేలాంటి చట్టాలు అమలు చేస్తుంటే ప్రజలు చూస్తూ ఊరుకోరని వారికి అండగా వామపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఉన్నాయన్నారు .పెట్టుబడుదారుల మోచేయి నీళ్లు తాగుతున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాలపై ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. భీమా రంగంలోకి 100% విదేశీ పెట్టుబడులకు అనుమతి అనురంగంలోకి ప్రవేట్ కంపెనీలకు విచ్చలవిడిగా అనుమతినిస్తూ అనుచట్టం చేసిందని ఆరోపించారు. వీటికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమాన్ని నిర్వహించాలని సంకల్పంతో కార్మిక ట్రేడ్ యూనియన్, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘంల ఆధ్వర్యంలో జనవరి 7 నుండి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిరసన ఆందోళన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 8 నుండి 18వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు గ్రామాలను కలుస్తూ జీబు జాతాను నిర్వహిస్తు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఈనెల 19న జిల్లా కేంద్రంలో జరిగే భారీ ప్రదర్శనను బహిరంగ సభను విజయవంతం చేయాలని వీరయ్య కోరారు. ఈ సభలలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గునిగంటి రాజన్న, నల్లపు సుధాకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి, అబ్బాయిపాలెం సిపిఎం వార్డు సభ్యురాలు నందిపాటి ఉప్పలమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాల రమేష్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ఉపాధ్యక్షులు జిన్న లచ్చయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బోడపట్ల రాజశేఖర్, ప్రజా సంఘాల నాయకులు నందిపాటి వెంకన్న, తాటికొండ అనంతచారి, జినక సైదులు, జామ్మూర్తి, ఆల్లి శ్రీనివాస్ రెడ్డి, బయ్య సురేష్, నరేష్, ఎర్ర ఎంకన్న, జినక రామ్మూర్తి, ఉన్నారు.

# యుగ పురుషుడు ఎన్టీఆర్

## పాలకుర్తిలో ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి



**పాలకుర్తి, జనవరి 18 (జనంసాక్షి)** విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు , పేదల పెన్ని ధి , బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు గజ్జెల్లి ల్యాబ్ వెంకన్న మాట్లాడారు. ఎన్టీఆర్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీ వెనుకబడిన వర్గాల వారికి రాజకీయాలలో అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి రావడం ఒక చరిత్ర అయితే , తన పాలన దక్షతతో అనేక సంక్షేమ కార్యక్రమాల ను నిర్వహించి పేదల పాలిట దేవుడుగా ఎన్టీఆర్ కీర్తించబడ్డాడన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం , మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం , ఆడపిల్లకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం లాంటి పథకాలు నేటికీ కొనసాగు తూ ఉన్నాయంటే అదే ఎన్టీఆర్ గొప్పతనం అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధన కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని , తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతా నికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి పెద్ద వంగర అడ హాక్ కమిటీ సభ్యుడు బయ్యన బిక్షపతి, పాలకుర్తి మండల నాయకు లు రమేష్, గణపురం ఎల్లయ్య , పసిలాది ఉపేందర్, రామ్ రెడ్డి పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో క్రీడాపోటీల నిర్వహణ కార్యక్రమం

**గెలుపొందిన వారికి క్యాష్ ప్రైజ్ అందచేత**

**పర్వతగిరి,జనవరి 18,(జనంసాక్షి):** సంక్రాంతి పండుగ సందర్భంగా అన్నారం షరీఫ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం జరిగినది.ఈ సందర్భం వాలీబాల్,షటిల్,జూనియర్ కబడ్డీ జూనియర్ షటిల్, గత మూడు రోజుల నుండి పల్లవి మోడల్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగినది. ఇట్టి పోటీలో గెలుపు పొందిన వారు మొదటి బహుమతి వాలీబాల్ రూ 3016/-గొడుగు రమేష్ టీం,రెండో బహుమతి రూ 2016/-బుర్ర యాకయ్య టీం,షెటిల్ మొదటి బహుమతి రూ 2016/-దురిశెట్టి శివ టీం, రెండో బహుమతి రూ 1016/- మోటపోతుల సాయిరాం టీం, జూనియర్ కబడ్డీ మొదటి బహుమతి రూ 1016/- భాష బోయిన సాయి గణేష్ టీం,రెండవ బహుమతి రూ 516/- ఎస్.కె సమీర్ టీం,షటిల్ జూనియర్ టీం మొదటి బహుమతి రూ 516/-వల్లాల అజయ్ టీం,రెండో బహుమతి రూ 216/-కనుకుట్ల అభిరామ్ టీం లకు ఆదివారం రోజు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో క్యాష్ ప్రైజ్ ఇవ్వడం జరిగినది.ఇట్టి క్యాష్ ప్రైజ్ ను గ్రామ సర్పంచ్ గాడి పెల్లి మహేందర్,ఉపసర్పంచ్ గొడుగు యాకాంత,వార్డు సభ్యులు గాడి పెల్లి రాజబాబు బత్తిని జలంధర్,దొంత మాల పవన్ కళ్యాణ్,సుర మంగమ్మ,ముంజంపల్లి నాగరాజు,రాపోలు అనిత, కొండేటి కొమురమ్మ,పస్తం రాధిక,భాషబోయిన రామకృష్ణ,పంచాయతీ కార్యదర్శి మోహినోద్దీన్ ద్వారా అందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ నాయకులు,యువజన సంఘాలు, మహిళా సంఘ సభ్యులు,పాల్గొనడం జరిగినది.



# మృతుడి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన కాంగ్రెస్ మండల కార్యదర్శి పోలెపల్లి బిక్షపతి



**చెన్నారావుపేట, జనవరి 18 (జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని నర్సంపేట కాంగ్రెస్ మండల కార్యదర్శి పోలెపల్లి బిక్షపతి, పాత మగ్దుంపురం గ్రామ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు గాండ్ల రాజేందర్ లు ఆదివారం పరామర్శించారు. మండలంలోని పాత మగ్దుంపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అర్కాల ఆనందం(65) అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు మేకల పెద్ద స్వామి, చిన్న స్వామి, సుంకరి చిన్న సారయ్య, కందుల సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ కారణాలతో ఇద్దరు ఆత్మహత్య

**బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె హమీద్**

**బచ్చన్నపేట జనవరి 18 (జనంసాక్షి):** వివిధ కారణాలతో ఇద్దరు ఆత్మహత్యలు చేసుకున్నారని బచ్చన్నపేట ఎస్సై ఎస్.కె హమీద్ తెలిపారు ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని చిన్నరామచర్ల గ్రామానికి చెందిన అచ్చిన బాల మల్లయ్య తన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉదయం 08.00 గంటల సమయంలో తన తల్లి అయిన అచ్చిన ఎల్లమ్మ వయసు (78) సంవత్సరాలు తన వయసు రిత్యా తన పనులు తాను చేసుకోలేక పోతున్నాను అని తన కుటుంబానికి భారం అవుతున్నానని దిగులుతో తన మానసిక పరిస్థితి సరిగా లేనందున ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటి హాల్లో ఉన్న దూలానికి చీరతో ఉరి వేసుకుని చనిపోయిందని ఫిర్యాదు చేశాడని అదేవిధంగా మండల కేంద్రంలోని ఎద్దుగూడెంలో తన కొడుకు అగు ఎద్దు అరవింద్ ను మందలించినందుకు ఉరి వేసుకొని చనిపోయాడని తండ్రి ఎద్దు విగ్నేశ్వర్ ఫిర్యాదు చేశాడని రెండు కేసులను నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చెవుల ఝాన్సీ రాకేష్



**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 18 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో పద్మశాలి కులస్తుడు దొంత బిక్షపతి ఇటీవల మృతి చెంద డం జరిగింది. విషయం తెలుసుకున్న కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి చెవుల ఝాన్సీ రాకేష్ ఆదివారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామ ర్శించారు. అధైర్యపడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అనంతరం మృతుడి కుటుంబా నికి 50 కేజీల బియ్యం ఆర్థికసహాయం అందజేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు గండి రాజు, ముక్కెర మహేందర్, పద్మశాలి కుల పెద్దమనిషి సుంచు రవి, వార్డ్ మెంబర్ గోవిందు రజిత లింగ స్వామి, మారబోయిన దశరథ, మధు కర్ రెడ్డి, మహేష్, అశోక్, సంపత్, వెంకటయ్య, రవీందర్, రవి, లింగస్వామి, సంతు,అనిల్,మహేష్, భాస్కర్, శేఖర్, పాపయ్య, రామచంద్ర, దామోదర్, నరేష్, రాజేష్, చిన్న పాల్గొన్నారు.

# అఖిల భారత యాదవ మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



**పాలకుర్తి, జనవరి18 (జనంసాక్షి):** అఖిల భారత యాదవ మహాసభ తెలం గాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ యాదవ్ ఆధ్వర్యంలో ఆ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ ఆదివారం హైదరాబాద్ లో జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజు యాదవ్, విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు తోటకూరి పాండు కృష్ణ యాదవ్, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరి కృష్ణమూర్తి యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ మండల అధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, మండల యూత్ అధ్యక్షులు శీల లింగయ్య యాదవ్, దేవరుప్పుల మండల నాయకులు సుడి గల హనుమంతు యాదవ్, కాడబోయిన గణేష్ యాదవ్ పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి బియ్యం పంపిణీ



**చెన్నారావుపేట, జనవరి 18(జనంసాక్షి):** చెన్నారావుపేటలో మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు బియ్యం పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన మజ్జిగ ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా ఆమె కుమారుడు కుమారస్వామితో పాటు చదువుకున్న తోటి మిత్రులు ఈ ఘటన పట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు.తమ వంతు సహాయంగా ఒక క్వింటాల్ బియ్యాన్ని ఆదివారం ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు నాంపల్లి శ్రీనివాస్, లక్క స్వామి, మండల మల్లయ్య, ఒంటరి రాములు, పడిదం శోభన్, ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేసిన సర్పంచ్ ముక్కెర స్వరూప రవి



**స్టేషన్ ఘన్ పూర్,జనవరి 18 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో దొంత బిక్షపతి ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ముక్కెర స్వరూప రవి యాదవ్ ఆదివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.అనంతరం మృతుడి కుటుంబా నికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్ర మంలో ఉపసర్పంచ్ గోవిందు ఇసాక్, వార్డుసభ్యులు మిర్జా అబ్బల్ బేగ్, మారబోయిన రాజయ్య,, మెర్గ్ రాజయ్య, మాజీఎంపీటీసీలు బెల్లపు వెంకట స్వామి, పులిగిల్ల పార్వతి గట్టయ్య, మాజీ సర్పం చ్ బూరు నరేందర్,వెంకటేశ్, ముక్కెర కుమార స్వామి, గోవింద్ జంపి, మారబోయిన రమేష్, బుచ్చిమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన చెవుల ఝాన్సీ రాకేష్

**స్టేషన్ ఘన్ పూర్, జనవరి 18 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తపెల్లి గ్రామంలో పద్మశాలి కులస్తుడు దొంత బిక్షపతి ఇటీవల మృతి చెంద దం జరిగింది. విషయం తెలుసుకున్న కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి చెవుల ఝాన్సీ రాకేష్ ఆదివారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామ ర్శించారు.అధైర్యపడొద్దు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.అనంతరం మృతుడి కుటుంబా నికి 50 కేజీల బియ్యం ఆర్థికసహాయం అందజేశా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు గండి రాజు, ముక్కెర మహేందర్, పద్మశాలి కుల పెద్దమనిషి సుంచు రవి, వార్డ్ మెంబర్ గోవిందు రజిత లింగస్వామి, మారబోయిన దశరథ, మధు కర్ రెడ్డి, మహేష్, అశోక్, సంపత్, రమేష్, రామ చందర్, రవి, కొమురయ్య, యాకరాజు, రామచం దర్, వెంకటయ్య, రవీందర్, రవి, లింగస్వామి, సంతు,అనిల్,మహేష్, భాస్కర్,శేఖర్, పాపయ్య, రామచంద్ర, దామోదర్, నరేష్, రాజేష్, చిన్న తది తరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేసిన బైరపాక ప్రభాకర్

**స్టేషన్ ఘన్ పూర్, జనవరి18 (జనంసాక్షి) :** తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకుడు, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ బైరపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,నవరస, నటసార్వభౌమ, పద్మశ్రీ, స్వర్గీయ నందమూరి తారక రామారావు 30వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రభుత్వ హాస్పటల్లో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బైరపాక ప్రభాకర్ ఆధ్వర్యంలో పేషెం ట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సంద ర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశంపార్టీని స్థాపించి చదువు కున్న పేదలను నాయకులుగా చేయడం జరిగింద ని, అంతేకాకుండా పేదలకు రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదలకు పక్క ఇండ్లు,ప్రతి గ్రామాని కి సీసీరోడ్లు, నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి స్కూల్ భవనాలు, వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళల ను ఐక్యత చేసి మహిళా సంఘాలు స్థాపించి, మహి ళలకు గ్యాస్ సిలిండర్లు ఇచ్చారని, మహిళలు వంటింటికే పరిమితం కాకుండా మహిళలు రాజకీయాల్లో రావాలని మహిళలను ప్రోత్సహించడం జరిగిందని అన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకా లు నిర్వహించిన చరిత్ర తెలుగుదేశం పార్టీది అని చెప్పటంలో ఎటువంటి సందేహం లేదని ఇప్పుడు న్న ప్రభుత్వంలో, అన్ని పార్టీలనాయకులలో ఎక్కు వమంది తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన వారే



అందుకని ఆ మహానుభావుని వర్ధంతి సందర్భం గా ఆ మహానుభావునిస్మృతికి వినమ్ర నివాళులు అర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బత్తిని ఎల్లయ్య గౌడ్, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు సంజీవ, వెంకటేష్, స్టేషన్ గన్పూర్ మండల కమి టీ నాయకులు, రవి, బిక్షపతి,గ్రామకమిటీ నాయ కులు అశోక్,చిన్న పెండ్యాల గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, కుమారస్వామి, సిద్ది రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 30వ వర్ధంతి వేడుకలు

- తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు
- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సూరపనేని నాగేశ్వరరావు

**మంగపేట, జనవరి 18 (జనంసాక్షి):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, దివంగత నందమూరి తారకరామారావు 30వ వర్ధంతి వేడుకలను ఆదివారం మంగపేట మండల కమ్మ సంఘం, ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ అభిమానుల ఆధ్వర్యంలో మంగపేట మండల కేంద్రంలో, వాడగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని గంపోనిగూడెంలో ఎన్టీఆర్ చిత్రపటానికి, వాడగూడెంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మంగపేట మండల అధ్యక్షుడు భవనం శ్రీనివాసరెడ్డి, పలువురు ఎన్టీఆర్ అభిమానులు మాట్లాడుతూ నిరుపేదల ఆరాధ్యుడు ఎన్టీఆర్ అని, తెలుగు జాతి ఔన్నత్యాన్ని, ఖ్యాతిని ప్రపంచం నలుమూలలా చాటి చెప్పిన మహనీయుడని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడి, పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అన్న సూక్తిని మొదటిసారిగా రాజకీయాలకు పరిచయం చేసిన మానవతావాది, నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. కిలో రెండు రూపాయలకే బియ్యం పథకం, తెలంగాణ సమాజాన్ని పట్టిపీడిస్తున్న పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన, మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన, స్థానిక ఎన్నికలలో రిజర్వేషన్లు, బీసీ సాధికారత, ఎస్సీ ఎస్టీ మైనార్టీ పథకాలు,



ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు, మహిళా రిజర్వేషన్లు బలపరిచిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుంది. సినీ, రాజకీయ రంగాల్లో మకుటం లేని మహారాజుగా నిలిచిన అన్న ఎన్టీఆర్ తెలుగు ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణపతి దేవ కాకతీయ కమ్మ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు సూరపనేని నాగేశ్వరరావు, కమ్మ సంఘం నాయకులు, టీడీపీ నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు కొత్త గోపాల్ రావు, కొత్త శ్రీనివాసరావు, భవనం శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి నాగేశ్వర రావు, నర్ర శివప్రసాద్, ఎల్వీజీ.నాయుడు, వల్లెపల్లి శివప్రసాద్, తోట రమేష్, నల్లూరి పద్మారావు, బండ్ల మధు ప్రసాద్, మోర్తాల భాస్కరరెడ్డి, పోతుమర్తి రమేష్, దూళిపాల విజయ్, పోలిన హరిబాబు, యడ్లపల్లి నాగేశ్వర రావు, సోంపల్లి రామకోటేశ్వర రావు, గంటా రామారావు, నల్లూరి పేరయ్య, కంచర్ల రాంబాబు, పాలేటి ఆంజనేయులు, పొన్నం రాంబాబు సోలిపురం కుమారస్వామి రెడ్డి, యర్రం నరేందర్రెడ్డి, పొద ధర్మతేజ, కాకర్ల శ్రీనివాసరావు, గోదా శ్రీనివాసరెడ్డి, కాండ్రు నాగేశ్వరావు , ముళ్ళపూడి సత్యనారాయణ పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో పండ్లు , బ్రెడ్ పంపిణీ

**తొర్రూరు, జనవరి 18 (జనంసాక్షి):** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి లేగా రాంమోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేపీ తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు పైండ్ల రాజేష్ ఆద్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.లేగా రాం మోహన్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు జీవించాలని కోరుకుంటూ ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.లేగా రాం మోహన్ రెడ్డి గారు పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపేతం కోసం అలుపెరగకుండా క్రృషి చేస్తున్నారు అని, ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు డెబ్బై రెండు మంది సర్పంచులుగా నూటయాభై మంది వార్డు సభ్యులుగా చేయించి వారి గెలుపు కోరుతూ విస్తృత ప్రచారం చేశారు అని రాబోయే తొర్రూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో లేగా రాం మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో అన్ని వార్డుల్లో పోటీ చేస్తామని ఈమేరకు పక్కాగా ప్రణాళికలు రచిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు అలిసేరి రవిబాబు, అర్బన్ ప్రధాన కార్యదర్శి నడిగడ్డ సందీప్, ఉపాధ్యక్షులు గట్ల భరత్,నర్కటి ఛలపతి రాజ్,ఎస్సీ మోర్చా అధ్యక్షుడు మంగళపల్లి యాకయ్య,బీజేవైఎం నాయకులు నూకల నవీన్,శీలం శ్రీనా థ్,మండల నాయకులు తూర్పాటి సాయి ముకేష్,నర్కటి సంతోష్, తూర్పా టి మెండీస్,నర్కుటి శివ గణేష్ ,ధరావత్ తేజస్,విజయ్ భాస్కర్, తూర్పాటి మోహిత్ తదితరులు పాల్గొన్నారు.



# అరైవ్ అలైవ్ పేరుతో అవగాహన కార్యక్రమాలు

- మోతాదుకు మించి ఆటోలో ప్రయాణిస్తున్న 12 ఆటోలు సీజ్.
- టూ టౌన్ సిఐ కె నాగరాజు




ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి): పట్టణంలో మోతాదుకు మించి ప్రయాణిస్తున్న ఆటోలపై పోలీసులు దృష్టి సారిస్తున్నారు. ఆదివారం ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడ, ఇందిరా నగర్, కుర్షిత్ నగర్, నెహ్రూ చౌక్ వద్ద టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. అత్యధిక మొత్తంలో ప్రయాణికులను ఆటోలో నింపి ఆటోను నడుపుతున్న 12 ఆటోలను సీజ్ చేశారు. వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అత్యధిక మొత్తంలో ఒక ఆటోలో 11 మంది, 10 మంది తో, వాహనాలను ఆటోలను నడుపుతూ నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటివరకు అధిక మొత్తంలో ప్రయాణికులతో వాహనాలు నడుపుతున్న ఐదు ఆటోలపై కేసుల నమోదు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా వాహన డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, జీప్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రమాదాలను అరికట్టడానికి ఈ నెలలో అరైవ్ అలైవ్ పేరుతో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రత్యేక డ్రైవ్ లో నిబంధనలు అతిక్రమించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు.



## బహుమతులు గెలుపొందిన రైజింగ్ స్టార్ టోర్నమెంట్ విజేతలు

**కడెం, జనవరి 18(జనంసాక్షి) :** కడెం మండలం లోని మొర్రిగూడెం గ్రామంలో జరిగిన క్రికెట్ పోటీలు నేటితో ముగిశాయి. రైసింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రికెట్ పోటీల్లో మొత్తం 9 టీమ్ లు పాల్గొనగా ఆదివారం రోజున జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మొదటి స్థానాన్ని రైసింగ్ స్టార్స్ టీమ్ నిలువుగా,రెండవ స్థానాన్ని లాగాన్ టీమ్ కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ఏఎంసీ ఛైర్మెన్ పడిగెల భూషణ్, సర్పంచ్ లు ఈదుల తిరుపతి, లక్ష్మీ భూమన్న, ఉపసర్పంచ్ రమ్య రవీందర్ లు మొదటి విజేతకు షీల్డుతో పాటు, రూ.5000,రెండవ బహుమతిగా షీల్డుతో పాటు రూ.2500ను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... యువకులు క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రైజింగ్ స్టార్ టోర్నమెంట్ క్రీడాకారులు అవినాష్, దినేష్, వంశీ, విగ్నేష్, పవన్, వంశీ, గణేష్, రాజు తదితరులు ఉన్నారు.

## పేట సంఘ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం (పేట) నూతన సంవత్సర క్యాలెండర్ ను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షులు గుగ్లవత్ అంబాజీ, పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, బీజేపీ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి, జిల్లా బీజేపి యువ మోర్చా జిల్లా అధ్యక్షులు ఒడిసెల అర్జున్, పట్టణ నాయకులు కమల్ నయన్, శ్రీరామోజు నరేష్, జుట్టు దినేష్, గంజి రాజు, పాతర్ల గణేష్, రాజేష్, విఠల్, ఈర్ల విజయ్, దీక్షిత్ రెడ్డి, ఉదయ్ పాల్గొన్నారు.

## మేడారం సమ్మక్కసారలమ్మ సన్నిధిలో సాంస్కృతిక కార్యక్రమాలు

తెలిపారు.ములుగు మీద ప్రేమతో ఇక్కడికి విచ్చేసిన ప్రభుత్వ సలహాదారులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు,ప్రముఖుల అందరికీ ములుగు ప్రజల తరపున మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

మేడారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'జీవితంలో ఏం చేశామని వెనక్కితిరిగి చూసుకుంటే గిరిజనుల కోసం సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని గర్వంగా చెప్పుకుంటా.మేడారం అభివృద్ధి చేసి ఫిబ్రవరి 6, 2023న మొక్కుకున్న మొక్కు తీర్చుకున్నాం. మేడారం జంపన్న వాగులో నిరంతరం నీరు పారిస్తాం. రామప్ప, లక్నవరం నుంచి జంపన్న వాగుకు నీరు తరలిస్తాం. సోమవారం ఉదయం సమ్మక్కసారక్క ఆలయాయాన్ని ప్రారంభించుకుని భక్తులకు అంకితం చేస్తాం. మేడారం జాతరను కుంభమేళా స్థాయిలో ఘనంగా నిర్వహిస్తాం' అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ,ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ధనసరి సీతక్క,అడ్లూరి లక్ష్మణ్, విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,రేవూరి ప్రకాశ్ రెడ్డి,దొంతి మాధవ రెడ్డి, డాక్టర్ మురళి నాయక్,యశస్విని రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,స్టేట్ ఫైనాన్స్, ఆయిల్ ఫెడ్ కమిషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జంగా రాఘవరెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రా మిశ్రా, తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు



**కౌటాల జనవరి 18 (జనంసాక్షి) :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా పల్లకి ముత్తంపేట్ గ్రామానికి చేరుకుంది.ఊరేగింపు దేశవ్యాప్తంగా స్వామి వారి దివ్య దర్శనం కోసం సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో కౌటాల మండలంలోని ముత్తంపేట్ లో నిర్వహించారు. గ్రామం లోని సత్యసాయి భక్తులు ఆదివారం ఉదయం 9గంటలకు శివాంజనేయ ఆలయం కు చేరుకొని, మహిళలు హారతులు బోనాలతో, భజన పాటలు పాడుకుంటూ స్వామి వారి పల్లకి దివ్య దర్శనం చేసుకున్నారు.ముత్తంపేట్ ప్రధాన రహదారి గుండా శోభా యాత్రగా పల్లకి వెంట కోలాట మాడుతు నృత్యాలు చేస్తూ మహిళలు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.సత్య సాయి పల్లకి రావడం సంతోషాన్ని వ్యక్తం చేస్తూ బాబా ఆశీస్సులు ఎల్లవేళల సాయి భక్తులకు ఉంటాయని సత్య సాయి సేవ సమితి వారు తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



**బెల్లంపల్లి, జనవరి 18, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 30వ వర్ధంతి వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టీఎన్టీయూసీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అరటిపండ్లు, బ్రెడ్డు అందజేశారు. ఈసందర్భంగా టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఠాకూర్ మణిరామ్ సింగ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు అమలు చేశారని అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం అహర్నిషలు కృషి చేసిన గొప్ప నాయకుడు అన్నారు.టీడీపీ స్థాపించి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన మహనీయుడన్నారు. పటేల్, పట్వారి వ్యవస్థను రద్దు. మండల వ్యవస్థ పునరుద్ధరణ. జనతా వస్త్రాలు, రెండు రూపాయలకే కిలో బియ్యం, సింగరేణిలో పరుగు పందెం ద్వారా 40 వేల మందికి ఒక్క నయాపై తీసుకోకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఓ జీవరత్నం, బొల్లు మల్లయ్య, రాంటెంకి హరిబాబు, గోమాస వెంకటేష్, పుల్లూరి పోశం, గజ్జల దుర్గయ్య, రామగొని గంగాధర్ గౌడ్, మాదాసి గోపాల్, ఎండి అన్వర్, బి సత్యనారాయణ, ఏ శ్రీనివాస్, ఎం రాజు, ఎం చంద్రమౌళి పాల్గొన్నారు.



## మహిళలు ప్రతి రంగంలో రాణించాలి

**నెరడిగొండ జనవరి18(జనంసాక్షి) :** ముగ్గుల పోటీలు మన సంస్కృతి సంప్రదాయాని కాపాడుతుందని సర్పంచ్ ఆడే సీతారాం అన్నారు. ఆదివారం రోజున మండలంలోని దర్భాతండా గ్రామంలో సర్పంచ్ ఆడే సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించిన మొగ్గుల పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి మొదటి మాధా అఖిల,రెండవ బహుమతి మదుకర్ ధనలక్ష్మి,మూడవ మామిడి శాంతబాయి లకు బహుమతులను సర్పంచ్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మొగ్గుల పోటీలు మన సంప్రదాయం, సంస్కృతిని కాపాడుతూ గ్రామ మహిళల సృజనాత్మకతను వెలుగులోకి తీసుకువచ్చే వేదికలుగా నిలుస్తాయన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఐక్యత, పరస్పర స్నేహం మరింత పెరుగుతాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామంలో సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తామని,మహిళలు ప్రతి రంగంలో ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు యువతి యువకులు పాల్గొన్నారు.

## శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి జాతర టెండర్లకు ఆహ్వానం

**కడెం, జనవరి 18 (జనంసాక్షి) :** కడెం మండలంలోని దిల్దర్ నగర్, సారంగాపూర్, ఎలా గడప ఇరు గ్రామాల సమీపంలో దట్టమైన అడవి ప్రాంతంలోని కొండపై గుహలో వెలిసినటువంటి శ్రీ అక్క కొండ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 22వ తేదీ గురువారం రోజున ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల లక్ష్మణ్ మరియు కమిటీ సభ్యులు ఇరు గ్రామస్తుల ఆధ్వర్యంలో లడ్డు, పులిహోర ప్రసాదం తో పాటు టెంకాయ విక్రయాలకు సంబంధించి టెండర్స్ వేయడం జరుగుతుందని అన్నారు. ఈ టెండర్లని ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సమక్షంలో నిర్వహించనున్నట్లు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. టెండరు పొందిన వారు పొందిన మొత్తంలో సగం నగదు రూపంలో చెల్లించవలసి ఉంటుందని, ఆలయ కమిటీ నిబంధనలు పాటించవలసి ఉంటుందని వివరించారు. అలాగే ఈనెల 28 తేదీని మొదలుకొని ఫిబ్రవరి 3 వ తేదీ వరకు అనేక కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. స్వామివారి వార్షికోత్సవానికి ప్రతి కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని ప్రతి ఒక్కరు కూడా భాగస్వామ్యై స్వామి వారి దీవెనలు పొందాలని కోరారు. .

## బాధిత కుటుంబానికి సర్పంచ్ చేయూత



**గూడూరు, జనవరి18 (జనంసాక్షి):** ఇటీవల గూడూరు మండలం హరిచంద్రుతండా గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త తండాకు చెందిన బోడ తారు మాతృమూర్తి బోడ బన్నీ మృతి చెందాగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వేడుకొన్నారు.అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5000వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బన్నీ మరణించడం బాధాకరమని, వారు లేనిలోటు కుటుంబ సభ్యులకు తీరనిలోటని, వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, ఎవరు అధైర్య పడవద్దని భరోసాను కల్పించి,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు.ఈ కార్యక్రమంలోబోడ రాజు,ధర్మసోత్ శిరీష,కొర్ర బాలు,ధర్మసోత్ రమేష్,ధర్మసోత్ సుమన్,ధర్మసోత్ రవి,ధర్మసోత్ కృష్ణ,ధర్మసోత్ రాజు,ధర్మసోత్ స్వామి,ధరావత్ సుక్కో,ధర్మసోత్ గణేష్,ధర్మసోత్ రమేష్ (శీన), కొర్ర లాలు,భూక్య రవి,ముడ్ నరేష్,గూగులోత్ బాబు,పెద్ద ఈర్య,తదితరులు పాల్గొన్నారు.

# 5వ బెటాలియన్ నిర్మాణాలకు డీజీపీ శంకుస్థాపన

**గోవిందరావుపేట (జనంసాక్షి) :** రాష్ట్ర పోలీస్ శాఖ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) బి.శివధర్ రెడ్డి 5వ బెటాలియన్‌లో నిర్మించనున్న వివిధ నూతన భవన నిర్మాణాలు, మౌలిక సదుపాయాలు శంకుస్థాపన ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంజయ్ కుమార్ జైన్, అదనపు డీజీపి టి జి స్ పి బెటాలియన్స్, విజయ్ కుమార్ ఐపిఎస్ , అదనపు డీజీపి ఇంటలిజెన్స్, చంద్రశేకర్ ఐజీపి, తదితర బెటాలియన్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించబోతున్న బెల్ అఫ్ అర్మ్స్ నిర్మాణం శంకుస్థాపన, నూతన కాన్ఫరెన్స్ హాల్ ఆవిష్కరణ డిజిపి గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. నిర్మాణాల నాణ్యత, వినియోగ సౌలభ్యం, సిబ్బంది అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డీజీపీ గారు మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలంటే మెరుగైన మౌలిక వసతులు, నివాస సౌకర్యాలు, శిక్షణ సదుపాయాలు ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం పోలీస్ శాఖ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, అందులో భాగంగానే ఈ నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో క్రమశిక్షణ, వృత్తిపరమైన నైపుణ్యాలు, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం ముఖ్యమని డీజీపీ గారు సూచించారు. అలాగే బెటాలియన్ అభివృద్ధి గాను అవసరమైన పనులను వెంటనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అత్యున్నత ప్రతిభ కనబరిచిన ఎస్డిఆర్ఎఫ్ సిబ్బందికి నగదు బహుమతి



అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెటాలియన్ కమాండెంట్ కె. సుబ్రహ్మణ్యం , అదనపు కమాండెంట్ బి. సీతారాం, అసిస్టెంట్ కమాండెంట్ లు అనిల్ కుమార్, శ్రీనివాస్ రావు, ఆర్ ఐ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్‌గా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం



**నర్సంపేట జనవరి 18 (జనం సాక్షి) :** నర్సంపేట పట్టణంలోని సిటిజన్స్ క్లబ్ జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ గా డాక్టర్,,పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ డా॥పి.రవిరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్స్ ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, వాకర్స్ మధ్య ఐక్యత తీసుకువచ్చి స్నేహపూర్వకమైన సంబంధాలు బలపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఎలక్ట్ రవికృష్ణారావు, చీఫ్ కోఆర్డినేటర్ తడక కుమారస్వామి గౌడ్, ఎంజీఎఫ్ గోల్డ్ డోనర్ మురళీకృష్ణ, ఎంజీఎఫ్ రీజినల్ కౌన్సిలర్ ఎల్లగౌడ్, చీఫ్ కోఆర్డినేటర్ గోపాల్ రెడ్డి, వాకర్స్ ఇంటర్నేషనల్ సెక్రటరీ కోనేటి రవిరాజ్, ట్రెజరర్ మునికృష్ణ యాదవ్, గవర్నర్ ఎలెక్ట్ కస్తూరి రాజు, మాంటిసోరి హై స్కూల్ నర్సంపేట చైర్మన్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి మరియు వివిధ జిల్లాల నుండి విచ్చేసిన అసోసియేషన్ బాధ్యులు,సభ్యులు పాల్గొన్నారు..

## నేటి నుండి 23 వరకు సర్పంచులకు శిక్షణా తరగతులు



**మహదేవపూర్, జనవరి 18 (జనంసాక్షి).** నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు ఈనెల 19 సోమవారం నుండి 23 వరకు మొదటి విడత గ్రామపంచాయతీ పరిపాలన పై జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శిక్షణ తరగతులు నిర్వహించబడునని మహదేవపూర్ ఎంపీడీవో రవీంద్రనాథ్ తమ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రగతి భవన్ సమీపంలో ఉన్న బీసీ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్ లో శిక్షణ తరగతులు నిర్వహిస్తారని మహదేవపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు శిక్షణ తరగతులకు హాజరుకావాలని ఎంపీడీవో తెలిపారు.

## మృతుని కుటుంబానికి పలువురు పరామర్శ

**చిట్యాల, జనవరి 18(జనం సాక్షి):** ఇటీవల మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీకి చెందిన గుర్రపు రామస్వామి అనారోగ్యంతో మరణించాడు. కాగా ఆదివారం ఎమ్మెల్సీ ,శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్, ఏ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య ,కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సమ్మిరెడ్డి అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్ మండల అధ్యక్షుడు జన్నె యుగంధర్ , రాజేందర్, కిరణ్ ,నరేష్, కట్కూరి రాజు, గుర్రపు తిరుపతి, మైదం మహేష్, గుర్రపు రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపాలిటీ ఎలక్షన్‌లో చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను గెలిపించాలి



**నర్సంపేట జనవరి 18 ( జనం సాక్షి) :** నర్సంపేట మున్సిపాలిటీ 30 వార్డులో పట్టుదల చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను ఆదరించాలని ఎంసిపిఐ(యు) బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్. ఆదివారం పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని 4 17 19 20 వార్డుల ఎం సి పి ఐ (యు) ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ బండారి మల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ జనాభాపరంగా నర్సంపేట మున్సిపాలిటీగా అవతరించిన అందుకు తగిన విధంగా మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని పట్టణ ప్రజలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని నిలువ నీడ లేక ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుని దశాబ్దాల తరబడి నివాసం ఉంటున్న పట్టించుకునే నాధుడే లేడని ప్రభుత్వ పథకాలు అధికార పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయి తప్ప అర్హులకు చెందడం లేదని ఇలాంటి పరిస్థితుల్లో పట్టణ ప్రజా సమస్యలపై అవగాహన పరిష్కరించాలని చిత్తశుద్ధి కలిగిన అభ్యర్థులను మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ గా ఎన్నుకోవాలని ఈ క్రమంలో ఎం సి పి ఐ యు పట్టణ సమస్యలపై నిరంతరం పోరాడుతూ పరిష్కారానికి ప్రయత్నిస్తుందని ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఎం సి పి ఐ (యు) అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని కార్యకర్తలు అందుకు అనుగుణంగా కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి. పట్టణ నాయకులు మోటం సురేష్, గడ్డం స్వరూప, రామగిరి యాదగిరి. ఈర్ల రాజు, గడ్డం పవన్, కళ్యాణ్, బంగారు సందీప్, చామంతుల రాములు మేడిద ప్రమీల కుక్కల పద్మ రాజు రమేష్ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## లింగగిరి జాతర హుండీల లెక్కింపు...!

**ఆదాయం రూ. 2లక్షల 53 వేల 107...**

చెన్నారావుపేట, జనవరి 18( జనం సాక్షి): లింగగిరి గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర హుండీలను ఆదివారం లెక్కించారు. ఆలయ ప్రాంగణం ఆవరణలో ఆలయ కమిటీ బాధ్యులు హుండీల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా నాలుగు రోజులపాటు జరిగిన జాతరలో ఏర్పాటుచేసిన హుండీల ద్వారా రూ. 1 లక్ష 28 వేల 406, దుకాణాల వేలంపాట ద్వారా రూ. 1 లక్ష 24 వేల 700 మొత్తం 2 లక్షల 53 వేల 107 రూపాయల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడి ప్రధాన అర్చకులు శ్రీమన్ రామాచార్యులు, గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్, ఉప సర్పంచ్ సప్పిడి ప్రియాంక నరేష్, మాజీ ఎంపిటిసి పరకాల లక్ష్మీ రాజన్న, మాజీ సర్పంచులు మాదారపు భాస్కర్, బొమ్మనపల్లి గణేష్, చీకటి వెంకటేశ్వర్లు, బూరుగు సూరయ్య, మాదారపు శ్రీనివాస్, మంద సోమయ్య, వార్డు సభ్యులు కాయితోజు హైమ శ్రీనివాస్, పెరుమాండ్ల సునీత సారంగం, తాడెం ప్రభాకర్, మల్లం సాగర్,



కడగండ్ల ఎల్లమ్మ యాకయ్య, పులి కవిత రమేష్, మాదారపు బాబు, కర్కాల అఖిల్, ఈసంపల్లి మమత బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నీరుకుళ్ళ విసన్న కుంటలో కోళ్ల, చేపల వ్యర్థాలు వెదజల్లుతున్న దుర్గంధం

**రోగాల బారిన పడుతున్న గ్రామ ప్రజలు**



**ఆత్మకూరు, జనవరి 18 (జనం సాక్షి):** నీరుకుళ్ళ గ్రామంలో నడిబొడ్డులో బొడ్రాయి వద్ద ఉన్న విసన్న కుంటలో కోళ్ల, చేపల వ్యర్థాలు చికెన్ సెంటర్, చేపల నిర్వాహకులు వేస్తున్నా వ్యర్థాలతో తీవ్రదుర్గంధం వెదజల్లుతుందని నిత్యం రాకపోకలు సాగించే బాటసారులు విసన్న కుంట చుట్టూ ఉన్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి చెందిన డంపింగ్ యార్డ్ ఉన్న కొందరు చేపలు , కోళ్ళ వ్యాపారస్తులు వ్యర్థాలను వేస్తుండడంతో భరించలేని దుర్వాసనతో అనేక రోగాల బారిన పడుతున్నామని, భూగర్భ జలాలు కలుషితం అయ్యే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు వ్యర్థాలను ఎవరు విసన్న కుంటలో వేయకుండా డంపింగ్ యార్డ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న బూరుగు రవి గౌడ్



**స్టేషన్ ఘన్ పూర్,జనవరి18 ( జనం సాక్షి ) :** జనగామ జిల్లా కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యం లో రాష్ట్ర కళాకారుడు,జనగామ జిల్లా కళా వేదిక అధ్యక్షుడు, మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన బూరుగు రవి గౌడ్ ను ఆదివారం రోజున ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఘనంగా సన్మానించా రు. జనగామ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ జేఏసీ ఆత్మీయ సమావేశంలో బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు, మాజీ సైనికుడు డాక్టర్ కల్నల్ బిక్షపతి ముదిరాజ్, బీసీ జేఏసీ చైర్మన్ చేవెళ్ల సంపత్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకు లు కళాకారుడు బూరుగు రవి గౌడ్ ను శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, బీసీ జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కళాకారుడు బూర్గు రవి గౌడ్ మాట్లాడుతూ తనకి అవార్డు రావడం సంతోషంగాఉందని,అవార్డు అందజేసిన చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి, జనవరి 18 (జనంసాక్షి) :** గౌడ ఐక్య సాధన సమితి 2026 నూతన సంవత్సర రాష్ట్ర క్యాలెండర్ ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి గౌడ సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఆ సంఘం నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పొడిశెట్టి వెంకన్న గౌడ్. జిల్లా అధ్యక్షులు తండా రమేష్ గౌడ్, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, బాలగాని యాకన్న గౌడ్. బొమ్మగాని భాస్కర్ గౌడ్, తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, కోల వేణు గౌడ్, నారగోని ఎల్లయ్య గౌడ్.దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

